# బీఆర్ఎస్ అంటే స్కీంలు.. కాంగ్రెస్ అంటే స్కాంలు

- హస్తం పార్టీకి అధికారమిస్తే అంధకారమే
- పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి
- సుల్తానాబాద్ మండలంలో జోరుగా ప్రచారం
- అడుగడుగునా బ్రహ్మరథం



మహిళలకు నమస్కరిస్తున్న పెద్దపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి

సుల్తానాబాద్‌రూరల్, నవంబర్ 25: 'అనేక సంక్షేమ పథకాలతో బీఆర్ఎస్ సర్కారు పేదల బతుకుల్లో వెలుగులు నింపింది..కానీ కాంగ్రెస్‌కు 11 సార్లు అధికారమిస్తే ప్రజలను అంధకారంలో ముంచింది. కుంభకోణాలకు పాల్పడి సంపదను కొల్లగొట్టింది..' అంటూ పెద్దపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. శనివారం పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం అల్లీపూర్, రేగడిమద్దికుంట, గర్రెపల్లి, సాంబయ్యపల్లి, నారాయణరావుపలే, గొల్లపల్లి గ్రామాల్లో విస్తృత ప్రచారం చేశారు. అంతకుముందు సర్పంచ్, నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి పూలమాల వేసి శాలువాలతో సత్కరించారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికి, బొట్టుపెటి అశ్వీరదించారు. అల్లీపూర్‌లో గ్రామ దేవతలకు ఎమ్మెల్యే పూజలు చేశారు. గర్రెపల్లిలో రాహదారి నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ప్రచార రథంలో ఎమ్మెల్యేతో పాటు బీఆర్ఎస్ శేణులు, ప్రజలు ర్యాలీగా వెళ్లారు. అక్కడ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. యాదవులు గొర్రెపిల్లలను బహూకరించారు. మత్స్యకారులు చేపల వలలను ఇచ్చారు. పలువురు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా దాసరి మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ అల్లీపూర్, రేగడిమద్దికుంట ప్రజల విద్యుత్ సమస్యల పరిష్కారానికి సబ్‌స్టేషన్ ఏర్పాటు చేశామని చెప్పారు. అల్లీపూర్‌లో 26 మందికి సీఎం సహాయనిధి అందించామన్నారు. రేగడిమద్దికుంటలో 516 మందికి పింఛన్లు, జీపీ భవన నిర్మాణం, పాఠశాల అభివృద్ధి కోసం రూ. 10లక్షలు, ఐమాస్ట్ లైట్లు, యాదవులకు గొర్రెల పంపిణీ, పదేండ్లలో సీసీ రోడ్ల కోసం రూ.2 కోట్లు కేటాయించామన్నారు. గర్రెపల్లిలో 245 మందికి కల్యాణలక్ష్మి, 665 మందికి పింఛన్లు, 29 మందికి రైతుబీమా, రైతుబంధు వర్తింపజేశామన్నారు. మళ్లీ గెలిపిస్తే అందుబా టులో ఉంటూ అభివృద్ధి చేస్తానని చెప్పారు. కార్యక్రమలో ఆర్‌బీఎస్ జిల్లా అధ్యక్షుడు పాల రామారావు, పొన్నమనేని బాలాజీరావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పురం ప్రేమ్ చందర్‌రావు, ఏఎంసీ చైర్మన్ బుర్ర మౌనిక–శ్రీనివాస్‌గౌడ్, విండో చైర్మన్లు గడ్డం మహిపాల్‌రెడ్డి, మోహన్‌రావు, జూపల్లి సందీప్‌రావు, ఏఏ సీ వైస్ చైర్మన్ అన్నేడి మహిపాల్‌రెడ్డి, విండో వైస్ చైర్మన్ దీకొండ శ్రీనివాస్, సర్పంచులు గడం వసంత–మోహన్‌రెడ్డి, వీరగోని సుజాత–రమేశ్‌గౌడ్, చెలకల బాపిరెడ్డి, మొల్గురి వెంకటలక్ష్మి–అంజయ్య, కల్వల శ్రావణ్‌కుమార్, మోహన్‌రెడ్డి, కోటగిరి విజేందర్, కోయ్యడ స్వప్న–అరుణ్‌కుమా ర్, ఎంపీటీసీలు గడ్డం రాజమణి, గట్టు శ్రీనివాస్, శ్రీలం శంకర్, ఉపసర్పంచులు వెంకటేశ్, మధు, మహిళా సంఘం ఉపాధ్యక్షురాలు శారద, పడాల అజయ్‌గౌడ్, సత్యనారాయణ, సద య్య, జేటి సంపత్, పద్మ, సదయ్య, మానస, తిరుమల, సతీశ్, శ్రీనివాస్, రాజ్‌కుమార్, రమేశ్, శ్రీనివాస్‌రెడ్డి, రాజ్‌కొమురయ్య, శ్రీనివాస్‌గౌడ్, నిశాంత్‌రెడ్డి, రమేశ్, శ్రీను, సతీశ్, వనిత, రవీందర్ ఉన్నారు.



గోదావరిఖని: మహిళలను ఓటు అభ్యర్థిస్తున్న రామగుండం బీఆర్ఎస్ అభ్యర్థి చందర్

# మోసపూరిత కాంగ్రెస్‌ను తరిమికొట్టండి

- తొమ్మిదేండ్ల పాలనను చూసి బీఆర్ఎస్‌ను ఆదరించండి
- రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్
- 25, 46 డివిజన్లలో ముమ్మర ప్రచారం
- గడపగడపకూ వెళ్లి ఓట్ల అభ్యర్థన

గోదావరిఖని, నవంబర్ 25: మోసపూరిత కాంగ్రెస్‌ను తరిమికొట్టాలని రామగుండం బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 25, 46 డివిజన్లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సీఎం కేసీఆర్ పాలనను కొనసాగిస్తున్నారని కొనియాడారు. 2018లో గెలిచిన తర్వాత కరోనాతో రెండేళ్ల పాటు రామగుండంలో అభివృద్ధికి ఆటంకం కలిగిందన్నారు. ఆ తర్వాత కోట్లాది రూపాయలతో అభివృద్ధిని ఆపకుండా రామగుండం ఇతర నియోజక వర్గాలకు ధీటుగా తీర్చిదిద్దానని అన్నారు. అభివృద్ధి విషయంలో ఏనాడూ కూడా మడమ తిప్పలేదన్నారు. 55 యేండ్ల కాంగ్రెస్ పాలనలో ఆకలి చావులు ఆత్మహత్యలతో ప్రజల జీవనం ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణను చీకటి అలుముకుందన్నారు. మహానాయకుడు కేసీఆర్ సారథ్యంలో పదేళ్ల కాలంలోనే దేశంలోనే అగ్రగామిగా నిలిచిందన్నారు. సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబంకు మనోధైర్యం ఇస్తున్నాయన్నారు. ఎన్నికల టూరిస్టుగా పిలవబడే కాంగ్రెస్, బీజేపీ నాయకులు అధికార దాహం కోసం డబ్బు సంచులతో వస్తున్న నాయకులను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. గత ఎన్నికల్లో మీ ఆశీర్వాదంతో గెలిచిన నేను మీ ఆరోగ్య సంరక్షణ కోసం జిల్లాలో ఏర్పాటు కావల్సిన మెడికల్ కాలేజీని రామగుండంలో ఏర్పాటు చేశానన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం ఇంటింటికి వెళ్లి మ్యానిఫెస్టోను అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు, నాయకులు మురళీధర్‌రావు, రామస్వామి, నూతి తిరుపతి, భిక్షపతి, జిమ్మిబాబు, చిప్ప రాజేశ్, ఆడెపు రాజేశం, దేవి లక్ష్మీ నర్సయ్య పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌లో కాంగ్రెస్, బీజేపీల చేరిక**

రామగుండం ఎన్టీపీసీకి చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి నాయకులు రాజీనామా చేసి శనివారం డిప్యూటీ మేయర్ అభిషేక్ రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈమేరకు శనివారం రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సమక్షంలో చేరగా, వారందరికి కండువాలు కప్పి ఆహ్వానించారు. కాగా, చేరిన వారిలో బీజేపీ నుంచి ధర్మాజి లక్ష్మణ్, జూల విజయ్, పల్లికొండ నర్సింగ్, మేకల నారాయణ, గాండ్ర సంపత్ రావు, కాంగ్రెస్ నుంచి గోసిక రమేశ్, దబ్బెట కమలాకర్, రావుల నరేశ్, గణేశ్, రజనీ, దయ, పవన్, కుమార్, రావుల నరేశ్, చంద్రమౌళి, రణధీర్, సంపత్, కుందారపు శిరీష తదితరులు న్నారు.

**బీజేపీ సీనియర్ నేతలు..**

జ్యోతినగర్, నవంబర్ 25: ఎన్టీపీసీ పట్టణ పరిధి మూడో డివిజన్‌కు చెందిన బీజేపీ సీనియర్ నాయకులు ధర్మాజీ లక్ష్మణ్, మేకల నారాయణ, పల్లికొండ నర్సింగ్, జూల విజయ్, మేకల సదానందం, పల్లికొండ తిరుపతి, గోసిక రమేశ్, గణేశ్‌లు రామగుండం బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి శనివారం గోదావరిఖని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కోరుకంటి చందర్ పార్టీ కండువాలు అందజేసి ఆహ్వానించారు. ఇక్కడ నగరపాలక డిప్యూటీ మేయర్ అభిషేక్‌రావు, డివిజన్ కార్పొరేటర్ కుమ్మరి శ్రీనివాస్ ఉన్నారు.

# గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

- ఒక్క అవకాశమిస్తే ఐదేండ్లు సేవలందిస్తా
- తన ఎదుగుదలను ఓర్వలేకే కాంగ్రెస్ తప్పుడు ఆరోపణలు
- మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్
- మంథని, కమాన్‌పూర్, ముత్తారం, రామగిరి మండలాల్లో ప్రచారం
- సర్కారు పథకాలు వివరిస్తూ ఓట్ల అభ్యర్థన



మంథని రూరల్: వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న మంథని బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్

మంథని రూరల్/కమాన్‌పూర్/ముత్తారం/ రామగిరి నవంబర్ 25: 'గతంలో ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే అందుబాటులో ఉండి అభివృద్ధి చేసిన..మళ్లీ ఒక్కసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తా..ఐదేండ్లు మీ వద్ద అంటూ సేవలందిస్తా.' అని మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ హామీ ఇచ్చారు. శనివారం ఆయన మంథని మండలం ఖానాపూర్, ఎక్లాస్‌పూర్ కమాన్‌పూర్ మండలకేంద్రం, ముత్తారం మండలం మచ్చుపేట, రామగిరి మండలం కల్వచర్లలో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. వీధుల్లో తిరుగుతూ వృద్ధులు, మహిళలు, చిన్నారులను ఆత్మీయంగా పలుకరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఆయాచోట్ల ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. అనంతరం మాట్లాడుతూ జడ్పీ చైర్మన్‌గా నిధులు మంజూరు చేయించి అభివృద్ధి పనులు చేపట్టానని వివరించారు. మంథని నుంచి ఎల్‌మడుగు రోడ్డు నిర్మిస్తున్నామని ఇప్పటికే బండ్లమడుగు దాకా రోడ్లు వేశామని తెలిపారు. నిరుపేద విద్యార్థుల చదువులకు చేయూతనందిస్తున్నానని చెప్పారు. పేదల వివాహాలు జరిపిస్తున్నానని పేర్కొన్నారు. కానీ కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తి ప్రజలకు గంజీనీళ్లు కూడా పోయడంలేదని దుయ్యబట్టారు. అలాంటి నాయకుడు మనకు అవసరమా? ప్రజలు ఆలోచించాలని కోరారు. తన ఎదుగుదలను చూసి ఓర్వలేని కాంగ్రెస్ నాయకులు ఆధార రహిత ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. వారికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. తనను గెలిపించి అసెంబ్లీకి పంపిస్తే బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలోని కార్యక్రమాలతో పాటు తన సొంత మ్యానిఫెస్టోలనూ తు.చ. తప్పకుండా అమలు చేస్తానని ప్రకటించారు. ముత్తారం మండలం మచ్చుపేటలో రూ. 40 లక్షలతో సీసీ రోడ్లు వేశామని చెప్పారు. తాను రాజకీయంగా ఎదుగుతుంటే ఓర్వలేని కాంగ్రెస్ నాయకులు తనను అంతమొందించేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలు ఆలోచించి ఈ నెల 30న కారు గుర్తుకు ఓటేసి తనను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ పుట్ట వెంకటమ్మారాములు, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, పీఏసీఎస్ చైర్మన్‌కొత్త శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు ఏగోళపు శంకర్ గౌడ్, ఏఎంసీ చైర్మన్ ఏక్కేటి అనంతరెడ్డి, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ ఆకుల కిరణ్, నాయకులు మైదం శ్రీధర్, మహేందర్, లొడారి రాములు కమాన్‌పూర్‌లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పిన్‌రెడ్డి కిషన్‌రెడ్డి, ఎంపీపీ రాచకొండ లక్ష్మి, వైస్ ఎంపీపీ ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, సర్పంచ్ నీలం సరిత శ్రీనివాస్, ఎంపీటీసీలు బోనాల వెంకటస్వామి, కోలేటి చంద్రశేఖర్, బీఆర్ఎస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరి,నాయకులు ఇనగంటి రామారావు, గడప కృష్ణమూర్తి, గుర్రం లక్ష్మిమల్లు, సుతారి రాజేందర్, నీల రాజయ్య,, అనవేన లక్ష్మిరాజం, గొడిసెల స్వామి, తోట వీరయ్య, ఆకుల బాపు, మట్ట శంకర్, దేవునూరి చంద్రమౌళి, ముత్తారంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పోతుపెద్ది కిషన్‌రెడ్డి, జడ్పీటీసీ చెల్కల స్వర్ణలత అశోక్, పిఏసిఎస్ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, ఆర్‌బీఎస్ మండల అధ్యక్షుడు అత్తే చంద్రమౌళి, వైస్ ఎంపీపీ సుధాడి రవిందర్ రావు, సరంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు నూనే కుమార్, మహిళా అధ్యక్షురాలు పప్పు స్వరూప, లక్కారం సర్పంచ్ అత్తే లలిత, ఎంపిటీసి ఓద్ది తిరుమల తిరుపతి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రామగళ్ల మధుకర్, ఉప సర్పంచ్ యుగేంధర్, గ్రామశాఖ అధ్యక్షుడు సిలివేరు భూమయ్య పాల్గొన్నారు.

# ఓట్ల లెక్కింపునకు సన్నద్ధం కావాలి

రామగిరి, నవంబర్ 25: అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు అధికారులు సన్నద్ధం కావాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజామ్మిల్ ఖాన్ సూచించారు. రామగిరి జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాలను మంథని, పెద్దపల్లి ఎన్నికల సాధారణ పరిశీలకులు సీఎన్. శ్రీధరతో కలిసి పరిశీలించారు. కౌంటింగ్ నిర్వహణపై అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. డిసెంబర్ 3న ఉదయం 8 గంటలకు రామగిరి జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో పెద్దపల్లి, మంథని, రామగుండం అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందన్నారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు. కౌంటింగ్ సమయంలో అధికారులు, సిబ్బంది నిబంధనలు పాటించాలన్నారు. ప్రతి కంట్రోల్ యూనిట్ లో నమోదైన మొత్తం ఓట్ల వివరాలు చూపించిన తరువాత అభ్యర్థుల వారీగా వచ్చిన ఓట్లను అందరికి స్పష్టంగా తెలిసేలా చూపించాలన్నారు. ఆ వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని సూచించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం కౌంటింగ్ హాల్‌లో 14 టేబుళ్లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రతి టేబుల్ వద్ద కౌంటింగ్ సూపర్‌వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్, మైక్రో అబ్జర్వర్ విధులు నిర్వహిస్తారని తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3 రిజర్వ్ బృందాలు, 3 పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు బృందాలు అందుబాటులో ఉంటాయని పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో 21 రౌండ్లు, మంథని అసెంబ్లీ నియోజకవర్గంలో 20 రౌండ్లు, రామగుండంలో 18 రౌండ్లు కౌంటింగ్ ఉంటుందని 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుతో కౌంటింగ్ ప్రారంభమవుతుందని వెల్లడించారు. 5 ఈవీఎంలను లాటరీ పద్ధతిన ఎంపిక చేసి వీవీ ప్యాట్ల ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్‌లాల్, రామగుండం, మంథని, పెద్దపల్లి రిటర్నింగ్ అధికారులు జే అరుణ శ్రీ ఉన్నారు.